Postal Regd.No. VSP-142/07-09

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 3 | సంచిక : 22 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 జూలై 16-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




మన కళ్లెదుట లోకంలో ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయి. మరెన్నో చెప్పలేని, కూడని సంగతులకు అనేకసార్లు సాక్షులంగా మారుతుంటాం. ఆయా సమయాల్లో హృదయం ఎంతో గాయపడుతుంది. ఒక్కోసారి జరిగిన సంగతులను బట్టి నాకే ఇలా ఎందుకు జరగాలి అన్పిస్తుంటుంది. అప్పుడు ... దేవుడనే వాడుంటే ఇలా జరుగుతుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించువారూ ఉంటారు. మరికొందరైతే చాల్లే చెప్పొచ్చావు! దేవుడూలేడు గీవుడూ లేడని అంటుంటారు. ఆ మాట మనలో అనేకులు వినే ఉంటారు. వారన్నమాట నిజమా? దేవుడు లేడా? ఉంటే చూసన్నా ఎందుకు ఊరకున్నాడు? కొంత ఆలోచిద్దాం.

దేవుని న్యాయ విమర్శను గూర్చి ప్రశ్నించు వారెవరైనా అప్పటి వరకు తమ జీవితాల్లో (2లో....)

## జెరూషలేం తదితర మత యాత్రలకు ప్రభుత్వ సొమ్మొద్దు : హైకోర్టు

రాష్ట్రప్రభుత్వం జెరూసలేం యాత్రలకు నిధులు వెచ్చించడంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జెరూషలేం యాత్రకు ప్రభుత్వ సొమ్ము వెచ్చించడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరాన్ని తెలిపింది. ఈ ఉత్తర్వు కేవలం జెరూషలేం యాత్రకే కాకుండా అన్ని రకాల మత యాత్రలకు వర్తిస్తుందని తెలిపింది. గతేడాది రాష్ట్రప్రభుత్వం జెరూషలేం యాత్రకు రూ. రెండుకోట్లు కేటాయించిందని తెలిపిందే. రాజ్యాంగంలోని 27వ అధికరణం ప్రకారం మతపరమైన కార్యక్రమాలకు ఏరకమైన పన్నులు వసూలు చేయరాదని పిటిషనర్ల వాదన. అందుకు ఉదాహరణగా 1954,1994లో ఇవ్వబడిన జడ్జిమెంట్లను ఉటంకించారు. పన్నులద్వారా వసూలైన ప్రజాధనాన్ని మతపరమైన కార్యక్రమాలకు వాడరాదన్నదే ఆయా తీర్పుల సారాంశమని పిటిషనర్ల వాదన.

*ఇందుకు సంబంధించిన బైబిలు వివరణ "ఏది పవిత్రస్థలం?" పేరున క్రైస్తవనాడు ఆగష్టు ప్రత్యేక సంచికలో వస్తుంది. చదవండి! బలపడండి!! క్రైస్తవనాడు కోసం, ప్రార్థించండి.*

## పెళ్లికి తాళి ప్రామాణికం కాదు - మద్రాస్ హైకోర్టు

హిందూ వివాహ చట్టం సెక్షన్-7 కింద పెళ్లి జరిగినట్టుగా గుర్తింపుపొందిన ఎటువంటి ఫారం అయినా సరిపోతుందని, తాళిబొట్టే ప్రమాణం కాదని కోర్టు పేర్కొంది. తీర్పుకి కారణం..... గర్భవతైన ఆమెను ఐదు నెలలకై ఓ భర్త వదిలేసాడు. తాను తాళి కట్టి నట్లు ఆ మహిళ రుజువు చేయలేకపోయిందని వాదించాడు. తనకు వివాహం జరిగిందంటూ రుజువు చేసుకోవడానికి 21 ఏళ్లుగా ఒక మహిళ చేసిన పోరాట ఫలితమే పై తీర్పు.

## అపోహలు తొలిగించిన సూర్యగ్రహణం

ప్రపంచం ఏదో అయిపోతుందని గ్రహణం వరకు ఎన్నో అపోహలు. అందిర్లోను ఉత్కంఠ. మీడియాల్లో చర్చలు. ఎవరి సిద్ధాంతాలు వారివి. వాదనలు... ఆపై వితండవాదనలు. ఇలా ఒకటేమిటి అనేక రకాల భయాలతో సంశయాలతో ప్రజలు సతమతమయ్యారు. సూర్యగ్రహణం ఓ మామూలు భౌగోళిక సంభవం. అందుకు తగ్గట్టుగానే గ్రహణం వచ్చింది, వెళ్లింది. లోకం అలానే ఉంది. రేపు ఇంకోదానిపై చర్చలు. వీటికి అంతేలేదనిపిస్తుంది.

*బైబిల్లో వ్రాయబడిన యేసుపలికిన మాట..... అంతము ఎప్పుడు వచ్చునో తండ్రియైన దేవుడు తప్ప మరెవరూ ఎరుగన్నారు. తనకు కూడా తెలియదన్నారు యేసు. ఎందుకంటే అప్పుడు ఆయన కూడా శరీరధారే కాబట్టి. దాన్ని బట్టి ఏ శరీరధారి రేపేం జరుగుతుందో చెప్పలేరు! కాబట్టి రేపటి దాని సంగతి అదే చూసుకుంటుంది. ఏనాటి "కీడు" ఆనాటికి చాలన్న యేసు మాటలు మానవలోకానికి శిరోధార్యం. అంటే కీడు చేయమనికాదు. ఈనాటి దినాన ఏకీడూ చేయకుండా సరిచూసుకొంటుంటే చాలని! అలా అందరూ చేస్తే యేసు చెప్పిన పరలోకం ఇప్పుడే ఇక్కడే చూడగలం! ఏమంటారు?*

**N**orth **E**ast **W**est **S**outh

## మాతృభాషను బలవంతంగా రుద్దొద్దు : సుప్రీం కోర్టు

కర్ణాటక ప్రభుత్వం స్కూళ్లలో స్థానిక భాషను బోధించాలన్న వాదనను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఇంగ్లీషు అవసరతను నొక్కిచెప్పింది. ప్రపంచ వ్యాప్తంగా మనవాళ్లు మనుగడ సాగించేందుకు ఇంగ్లీషు భాషెంతో దోహదపడ్తుందని చెప్పింది. ఇంగ్లీషు బాషను ఆటంకపర్చరాదని హెచ్చరించింది. విద్యాలయాల్లో తప్పనిసరిగా మాతృభాష ఉండాలన్న ప్రభుత్వ విధానంపై ఆగ్రహం వ్యక్తం చేసింది ధర్మాసనం. పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష ఆధిక్యతను స్పష్టం చేస్తూ విద్యార్థుల ప్రయోజనాలను ఈ విధానం తిరోగమనానికి తీసుకెళ్లొచ్చని హెచ్చరించింది. అందువల్ల విద్యాలయాల్లో మాతృభాషకు పూర్తి అనుకూలంగాను, ఇంగ్లీషు భాషకు వ్యతిరేకంగాను విధానాలు ఉండరాదని సుప్రీం కోర్టు వెల్లడించింది.


## రిపీటయ్యింది!

క్రిందటి సంచికలో నాయకుడు, అధికారి ఒకరిపై ఒకరిపై ఒకరు చేయిచేసుకోడం సారీ చెప్పడం చదివారు. ఈ సారి వంతు పశుసంవర్థక శాఖ మంత్రి పార్థసారధి విలేకర్లది. పత్రికల్లో తమపై వచ్చిన వార్తలకు ఎవరైనా ఖండనలివ్వాలి లేక న్యాయస్థానాల్ని ఆశ్రయించాలి. అంతేగాని రాసిన వారిపై తిట్లపురాణాలతోను, దౌర్జన్యాలతోను తెగబడుట హేచనీయం. అది పత్రికా స్వాతంత్ర్యాన్ని ఓ రకంగా హరించేందుకు, అణగదొక్కేందుకు ప్రయత్నించడమే! ఇదెంత మాత్రం హర్షనీయంగాదు. తెగపడ్డం తర్వాత సారీ చెప్పడం పరిపాటిగా చేసుకొనుట తగదు. తర్వాత మా వాళ్లు అలా ప్రవర్తించుంటే క్షమించండని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్న మీడియాకేం చెప్తారు. ఈ పరిస్థితి మారాలి.

(2లో....)




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం




(మొదటిపేజీ తరువాయి.....)

ఎన్ని సార్లు న్యాయం పాటించామని ఆలోచించుకుంటే సరి! బిడ్డల యెడల చేయాల్సినవి న్యాయంగా చేసామా? భార్యయెడల న్యాయంగా ఉన్నామా? స్నేహితులు, బంధువుల యెడల న్యాయంగా ప్రవర్తించామా? అంతెందుకు ఏ వృత్తి లేక ఉద్యోగం చేసి జీవితాంతం పోషించబడుతున్నామో దానికి తగిన విధంగా న్యాయం చేస్తున్నామా? ఆలోచించాలి. ఇలా చెప్పుకుంటూపోతే మన బ్రతుకుల్లోనే అన్ని చోట్లా తెలిసో తెలియకో అన్యాయంగానే అనేకసార్లు ప్రవర్తిస్తుంటామన్నది గ్రహించగలం! కాబట్టి అందుకు తగ్గ ఫలం అనుభవించక తప్పదు. ఆలాగైతే మనకీ దేవునికి తేడా ఏంటండీ అంటారా? మనకీ దేవునికి చాలా తేడా ఉంది. దేవుని ఉద్దేశాలు తలంపులు మనలా ఉండవని గ్రహించాలి. ఆయన ఉద్దేశ్యాలు మనలాంటివైతే ఈ సృష్టిని మన నిమిత్తమై ఎప్పుడో నాశనం చేసి ఉండేవారు. ఆయన లోకమును ఎంతో ప్రేమించెను అని బైబిల్లో చూడగలం. అంటే ఆయన స్వరూపాలమైన మనం భూమిపై ఉన్నాం, మనల్ని తన బిడ్డలుగా ఆయన రూపించుకున్నారు గాబట్టి మనతో బాటే చరాచరసృష్టిని ఆయన ప్రేమించుచున్నారు. అందుకు నిదర్శనమే కాలాలు, రుతువులు, ఆయా దినాల్లో కాచే ఫలపుష్పాలు. శీతోష్ణాది సమయాలు. అన్నిటినీ తెలిపే క్రమం తప్పని ఉదయాస్తమయాలు. ఇవన్నీ దేవుని ప్రేమచేత మాత్రమే తమ విధుల్ని సక్రమంగా నిర్వహిస్తున్నాయి. మన స్వయం కృతాపరాధాల వల్ల ప్రకృతి సమతౌల్యాన్ని దెబ్బతీస్తున్నా సరిచేస్తూ మనల్ని కాపాడుతున్న దేవుని ప్రేమను ఎంతని వర్ణించగలం. ఏమని ప్రకటించగలం. కృతజ్ఞత కలిగి జీవిస్తూ ఆయనను మహిమపరచబద్దులం. మనం సృష్టింపని ప్రకృతిని మన చేష్టల వల్ల పాడుచేస్తున్నా మనల్ని కాచికాపాడుతున్న దేవుడు న్యాయస్థుడే సుమా! ఆయన పిల్లలంగా సమభావాలతో బ్రతకాల్సిన మనం ఒకరిపై ఒకరు కక్షలు, కార్పణ్యాలతో దాడులు చేస్తూ జీవిస్తున్నా ఆయన దీర్ఘశాంతం వహిస్తున్నారు, మనలో మార్పుకై ఎదురుచూస్తున్నారు. అయినా మార్పులేని వారు దేవోగ్రతకు బలవుతూ అనేక శోధనలు, వేదనలను అనుభవిస్తారని బైబిలు చెబుతుంది. ఆ స్థితిలో తమ తోటి మనుష్యుల యెడల చేసిన తమ తప్పిదాలను తెల్సుకున్నవారు దేవునిచే దీవించబడుతున్నారు. తద్వారా వారు సమాజంలో మంచి వారిగా గొప్పగా బ్రతుకుట చూస్తున్నాం. కాబట్టి తప్పు చేయనివారెవరు అనుకొంటూ బ్రతుకుటకంటే తప్పును దిద్దుకొనుటకు అలవాటుపడాలి. అదో వ్యసనంగా మారాలి. ఆ వ్యసనమే మనల్ని దేవునిచెంతకు చేరుస్తుంది. అది నమ్మక, ఇదంతా ప్రకృతి సహజం, పాపపుణ్యాల లెక్క ఎవరు చూడొచ్చారు అనుకుంటే అది అమాయకత్వమే అవుతుంది. ఏ వస్తువూ తనంతటతానే రూపింపబడదు. వాటిని తయారు చేసేవారుండాలి, నడిపేవారుండాలి. వాటికి అవసరమైన వనరులను సమకూర్చేవారుండాలి. ఇప్పుడా లోచించండి! సృష్టిలో ప్రతివస్తువు చలించేదే. చరించేదే! వాటిని ఓ క్రమంలో నడిపే నావికులం మనమైతేకాదు మరిఎవరు? ఆయనే దేవుడని ఆస్తికులమాట నమ్ముటవల్ల ఎవరికి నష్టం?ఆలోచించాలి.

(ఇంకావుంది)

**క్రైస్తవనాడు**

**4వ సంవత్సర ప్రత్యేక సంచిక ఆగష్టులో రాబోతుంది. ప్రార్థించండి, పాలిభాగస్థులై సహకరించండి.** -ఎడిటర్

క్రైస్తవనాడులో మీ ఏడ్ B/W లో రూ. 200/-.COLOUR లో రూ. 300/-

చర్చి పేరు :

అడ్రసు :

ఈ సైజు సేంపిల్‌గా ఇవ్వబడింది.

ఆదివారం ఆరాధన : ఉ॥ 10-12:30 గం॥ల వరకు

బుధవారం (బైబిల్ స్టడీ) : సా॥ 7 - 8:30 గం॥ల వరకు

శుక్రవారం (ఉపవాస ప్రార్థన) : ఉ॥ 10గం॥ - మ॥ 1గం॥ వరకు

కాపరి ఫోటో

## కావలెను

ప్రతిజిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

## మీకు తెలుసా!

❁ న్యూయార్క్ సిటీలో అతిపెద్ద భూయజమానులుగా క్యాథలిక్ చర్చి, కొలంబియా యూనివర్సిటీ వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి.

❁ ఫుట్‌బాల్ ఆటగాడు ఓ మ్యాచ్‌లో దాదాపు 7 మైళ్ల దూరం పరిగెత్తుతాడు.

❁ టైమ్‌జోన్లలో ఉన్న తేడా వల్ల.... సూపర్‌సానిక్ విమానంలో లండన్‌లో బయలు దేరి న్యూయార్క్‌కు చేరుకున్నపుడు ఓ రెండు గంటలు వెనక్కు వెళ్లినట్లవుతుంది.

❁ అతినీలలోహిత కిరణాలను తేలుపై ప్రసరింపజేస్తే అది మెరుస్తూ (ఫ్లోరొసెంట్) కనిపిస్తుంది. సృష్టిలో మరే జీవికీ అలాంటి అరుదైన లక్షణం లేదు.

❁ భూమి తన చుట్టు తాను గంటకు 1600 కి.మీ. వేగంతో తిరుగుతుంది(ట)!



❁ అమెరికాలో మాస్కో పేరుతో పదకొండు పట్టణాలు ఉన్నాయి.

❁ హైతీలో ప్రతి రెండు వందల మందిలో ఒకరికి మాత్రమే కారు ఉంది.



## లోకోక్తులు

❊ ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఒక కొత్త స్నేహితుడు దొరికినంత సంబరం. దానిని మళ్లీ చదివినప్పుడు చిరకాల మిత్రుడ్ని కలిసిన ఆనందం కలుగుతుంది.-గోల్డ్‌స్మిత్

❊ సత్కార్యాలు చేసి చూపెట్టు. చేస్తానంటూ ప్రచారం చేసుకొంటూ ఊరికే మురిసిపోకు.

రెవ.డా. **జోసఫ్ ప్రకాష్** గారి సువార్తా పరిచర్యలు, బోధనల వివరాల్లో కొన్ని క్రైస్తవనాడు ప్రత్యేక సంచికలో.....

చదవండి! బలపడండి!!





క్రీస్తు ప్రేమను అనేకుల యెడల చూపుతూ మా యెడలను ఆ ప్రేమను విస్తరింపజేస్తున్న క్రీస్తునందు మా సహోదరులు మరియు సాహితీ సెరామిక్స్ అధినేతలైన

బ్రదర్ **సుబ్బారావు** గారు

బ్రదర్ **శ్రీనివాస్** గారు

మరియు వారి ఫ్యామిలీకి

క్రైస్తవనాడు కృతజ్ఞతలు తెలుపుతోంది

## ఆదాయపు పన్ను చెల్లింపులో సచినే నెం.1



2008-09 ఆర్థిక సంవత్సరానికి గాను సచిన్ చెల్లించిన సొమ్ము 8 కోట్లుపైనే! గత మూడేళ్ల నుండి సచినే నెం.1 మిగతా క్రికెటర్ల కంటే సంపాదనలోను సచినే ముందున్నాడు. కెప్టెన్ ధోనీ ఐతే ఈయేడాది నాలుగు కోట్లపైనే చెల్లిస్తాడట! మిగతా వారిలో యువరాజ్ 2కోట్లు, సెహ్వాగ్ 3 కోట్లపైమాటే. మొత్తానికి మనవాళ్లు క్రీడాకారులైనా ఎందరో నాయకులు, పాలకులకన్నా బెటర్ కదాని క్రీడాభిమానులు తమ సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు,టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

అడ్వర్టైజ్‌మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

రండి! వినండి!! రక్షణ పొందండి!!!

ప్రభువు చిత్తమైతే

# బైబిలు బోధనా సభలు

తేదీలు : 2009 సెప్టెంబర్ 8,9,10 (మంగళ, బుధ, గురువారాలు)

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభం.

స్థలము : బేతేల్ అసెంబ్లీ ఎదురు గ్రౌండ్స్ , మొదటి బస్టాప్, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం-41

ప్రసంగికులు

రెవ. **జొహనన్ చెల్లి** గారు

(బాప్టిస్టు సంఘాల డైరెక్టర్, బెంగుళూరు)

బ్రదర్ **గండి సామ్యూల్ జాన్** గారు

(డైరెక్టర్, బేతేల్ అసెంబ్లీ, విశాఖపట్నం)

టి.వి. గాయకులు డా. ఎజ్రా శాస్త్రి గారు మరియు వారి బృందంచే ఆధ్యాత్మిక గీతములు వినిపించబడును

## కుటుంబ సదస్సు

సెప్టెంబర్, 2009 8,9,10 తేదీలలో ప్రతి రోజు ఉ॥ 9గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు

ఆహ్వానించువారు : మధురవాడ క్రిస్టియన్ ప్రేయర్ ఫెలోషిప్, డాక్‌యార్డ్ ప్రేయర్ ఫెలోషిప్ మరియు విశాఖ బేతేల్ అసెంబ్లీ మినిస్ట్రీస్

అందరూ ఆహ్వానితులే

నిర్వాహకులు : పాస్టర్ గండి అబ్రహాం జాన్

వివరాలకు : 9948641703, 9396863752, 0891-2781179

## రిపీటయ్యింది!

(మొదటిపేజీ తరువాయి.....)

వార్తా కథనాలపై సంయమనంతో స్పందించాలి. సాక్షాత్తూ ముఖ్యమంత్రిపైనే వచ్చిన వార్తలకు ఆయనెలా స్పందిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. కనీసం ఆయన్ను బట్టైనా మంత్రులు తమ మాటల తూటాల విషయంలో జాగ్రత్తపడాలి. లేకపోతే ఆ ప్రాంతంలో ఆ మాటలు విన్నవారికి, వారి చేష్టలు కన్నవారికి వారియందు ఏ హ్యాభావం కల్గుటఖాయం. రాబోయే కాలంలో అట్లాంటివి వారికే చేటు తెస్తాయి. అట్టి అనుభవాలు ఎదుర్కొని ఓ మూలన ఖాళీగా కూర్చున్న నాయకులు మంత్రులు, ఎందరో దేశవ్యాప్తంగా కన్పడతారు. కాబట్టి అలాంటి స్థితి ప్రస్తుత నాయకులకు రాకుండా ఉండాలంటే జాగ్రత్త కలిగి ప్రవర్తించుట ఎంతైనా అవసరమని విశ్లేషకులెందరో తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 22 16-31 జూలై, 2009

☆ ☆ ☆

# ప్రత్యే'కులం'!

**★ .....కావున మీరు వారి మధ్యనుండి బయలు వెడలి పత్యేకముగా ఉండుడి;**

క్రైస్తవులకు 'కులం' ప్రాముఖ్యం కారాదు. మనదేకులం అని ఎవరైనా ప్రశ్నిస్తే.... క్రీస్తేసులో ఏకులం. లోకంలో ప్రత్యేకులం. దేవుని సహవాసులం. పరలోకం మాలోకం అనగలిగే హృదయ సంపూర్ణతుండాలి. అంతేగాని హృరయమంతా ఇహలోకాశలతో నిండుకొని నోరు మాత్రం పరలోకాన్నిగూర్చి మాట్లాడరాదు. మనం లోకంలో క్రీస్తుయేసు వల్ల ప్రత్యేకింపబడిన వారము. అంతమాత్రాన ఇహలోకం మనకు కాకుండా పోదు. అందరూ ఇహాన్ని ప్రేమించవచ్చునేమోగాని క్రైస్తవులు ఇహలోకంలో జీవిస్తూ ఇహంలో పరలోకాన్ని ప్రేమించాలి. ప్రేమిస్తూ అందుకై పోరాడాలి. అదే మన ప్రభువైన యేసుక్రీస్తు చేసి చూపింది. దాన్ని ఆయన తదనంతరం ఆయన శిష్యులు అనుసరించి చూపారు. తద్వారా నేటికీ వారు ఘనపర్చబడుతున్నారు. వారి పేర్లు ఉచ్ఛరించకుండా బైబిలు బోధించుట ఎవరికైనా అసాధ్యం! ఆలోచిస్తే ఇదో సంభ్రమాశ్చర్యంగా అన్పిస్తుంది. యేసును అనుసరించి ఆచరించేవారికి దేవుడట్టి మహిమను ఇస్తాడని దాన్ని బట్టే గ్రహించొచ్చు. అట్టిమహిమ వారికే కాదు గాని మనకూ ఇస్తారు. కాబట్టి క్రైస్తవులందరు ఇహలోకాశల నెరవేర్పుకై శ్రమించక పరలోకాసక్తిని పెంపొందించుకోవాలి. తమ బ్రతుకులను ప్రభువునందు భయభక్తుల్తో గడపాలి. అట్టివారు లోకంచే ప్రత్యేకంగా గుర్తించబడుదురనుట నిర్వివాదాంశం. ఈ విషయం ఇప్పటికే క్రీస్తునందు భయభక్తులతో జీవించిన వారి జీవితాల్లో నెరవేరుట చూసాం, చూస్తున్నాం. అట్టివారినెందరినో సాక్ష్యంగా ప్రతి తరంలోనూ దేవుడు ఉంచుతున్నారు. మన జీవితాలూ అలా సాగాలనే దేవుని కోరిక. మనం ఒకరికొకరం మాదిరి కావాలన్నదే దేవుని చిత్తం. దేవుడు మనకు అటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు. పొందే స్థితిలో మనముండాలంటే.. మనం క్రీస్తులో దేవునికొరకు ప్రత్యేకింపబడిన వారమని అనుక్షణం గుర్తుంచుకొంటూ జీవించాలి. అలా జీవిస్తే మనమెందరిలో ఉన్నా మనల్ని లోకానికి ప్రత్యేకంగా చూపే మహిమ దేవునిదే.

**★ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.**

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**

వై.కె.

*లోకోక్తులు :* ✳ చిత్ర కళ నిశ్శబ్ద కవిత్వం -ఫ్లుటార్స్,(ప్రాచీన రోమన్ రచయిత)
✳ మనిషి ప్రేమతో కాకుండా ద్వేషంతో ఉంటే అతడు రోగితో సమానం -ఆర్కిబాల్డ్ మార్కిష్
✳ ఇతరులకు ఎంత సహాయం చేసావో లెక్కించకపోవటమే నీలో ఉన్న గొప్ప లక్షణం - గాంధీ
✳ జీవితం నదిలాంటిది. దానిలో ఏమైతే వేస్తామో అవే బయటకు కొట్టుకొని వస్తాయి -టామ్‌లెహ్రర్
✳ ప్రతిభ లేని చదువు కన్నా చదువులేని ప్రతిభ గొప్పది- సిసిరో

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 51

| బైబిల్ | | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | × | శాస్త్రజ్ఞుల మాట |



సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

*(గతసంచిక తరువాయి...)*

## తెలిసింది ఇదీ

ఈ తాజా పరిశోధనల నేపథ్యంలో ఒకసారి గతాన్ని చూద్దాం. అంగారకునిపై నీరు ఉందని పరిశోధకులు బలంగా నమ్మేవారు. కారణం, భూమిపై నుంచి టెలిస్కోపులో చూస్తే ఆ గ్రహం ధ్రువ ప్రాంతాల్లో వెలుగు నీడల చారలు కనిపిస్తాయి. వీటిని సముద్రాలు, కాలువలని భావించేవారు. అక్కడ వ్యవసాయం కూడా జరుగుతోందని నమ్మేవారు. 1965లో ఇది తప్పని తేలింది. నాసా ప్రయోగించిన ఉపగ్రహం 'మెరైనర్ 4' పంపించిన ఫోటోల ద్వారా అక్కడ నీటిజాడలు లేవని, ఆ వెలుగునీడల చారలు దృశ్యభ్రమలేనని తెలిసింది. ఈ విధంగా మొదలైన పరిశోధనలు తర్వాత కాలంలో మరింత పెరిగాయి. అంగారకుని చుట్టూ తిరిగే ఉపగ్రహాలేగాక స్వయంగా ఆ గ్రహంపై దిగి అక్కడి నేలను, వాతావరణాన్ని విశ్లేషించి సమాచారాన్ని భూమ్మీదున్న శాస్త్రవేత్తలకు పంపించే రోవర్లు కూడా తయారైనాయి. వీటిద్వారా అరుణగ్రహం గురించి అద్భుతమైన విషయాలు ఎన్నో తెలిశాయి. వాటినొకసారి చూద్దాం.

➤ భూ వ్యాసంలో దాదాపు సగం అంటే 6790 కిలోమీటర్లు, ద్రవ్యరాశిలో పదోవంతు అంటే దాదాపు $6.42x10^{23}$ కిలోలు. ఉపరితలం ఎర్రగా కనిపించటానికి కారణం ఐరన్ ఆక్సైడ్. అంతర్భాగంలో ఎక్కువగా ఐరన్, సల్ఫర్ ఉన్నాయి.

➤ పరిణామాన్ని నోవాచియన్ (390-350 కోట్ల ఏళ్ల క్రితం), హెస్పేరియన్ (350-180 కోట్ల ఏళ్ల క్రితం), అమెజానియన్ (180 కోట్ల ఏళ్ల నుంచి ఇప్పటి వరకూ) అనే మూడు దశలుగా వర్గీకరించారు శాస్త్రవేత్తలు.


➤ అత్యల్ప పీడనం కారణంగా ఆ గ్రహంపై నీరు ఉండే అవకాశం ప్రస్తుతం లేదు. కాకపోతే, మంచు విస్తారంగా ఉంది. ధ్రువప్రాంతాలు రెండూ మంచుతో రూపొందినవే. ఒకప్పుడు నీరు విస్తారంగా ప్రవహించిన జాడలు, ఆధారాలూ పుష్కలంగా కనిపిస్తున్నాయి.

➤ 400 కోట్ల ఏళ్ల క్రితమే అంగారకునిపైనున్న మ్యాగ్నెటోస్ఫియర్ అంతరించిపోయింది. దీనివల్ల సౌరశక్తి ఆ గ్రహంపై ప్రత్యక్షంగా పడుతుంది. ఈ కారణంగా వాతావరణం చాలా పల్చగా తయారైంది. వాతావరణంలో 95 శాతం కార్బన్‌డయాక్సైడ్, 3 శాతం నైట్రోజన్, 1.6 శాతం ఆర్గాన్, స్వల్పంగా ఆక్సిజన్ ఉన్నాయి. మీథేన్ కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక అక్కడి ఉష్ణోగ్రతలు -140 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 20 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ మారుతుంటాయి. సౌరశక్తిని పట్టి ఉంచే వాతావరణం లేకపోవటం వల్లే ఈ మార్పు.

➤ సూర్యుని చుట్టూ తిరగటానికి పట్టే సమయం 687 రోజులు. తన చుట్టూ తాను తిరగటానికి పట్టే సమయం 24 గంటల 39 నిమిషాల 35,244 సెకన్లు.

➤ సౌరకుటుంబంలో ఏ గ్రహంపైనా తలెత్తనంత భారీ ఇసుక తఫానులు ఏర్పడతాయి. కొన్నిసార్లు గ్రహం అంతటా వ్యాపిస్తాయి ఈ తుఫాన్లు. అతిపెద్ద పర్వతం కూడా ఈ గ్రహంపైనే ఉంది. దాని పేరు ఒలంపస్‌మాన్ దీని ఎత్తు 27 కిలోమీటర్లు. అంతరించిన అగ్నిపర్వతం ఇది.

➤ రెండు చంద్రుళ్లున్నాయి. వాటి పేర్లు ఫొబోస్, డీమోస్.



**★ ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్ధముపాటిదే కదా.**

**గమనిక :** మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.**

## దుస్తులపై సిరా పడితే....

✳ సిరా మరక పడితే ఇలా చేసి చూడండి. నిమ్మరసం, ఉప్పు కలిపిన మిశ్రమాన్ని మరకపై రుద్ది ఎండలో ఆరబెట్టండి లేదంటే అంతమేరా దారంతో కుచ్చులా కట్టి దానిని పాలలో నానబెట్టవచ్చు. ఆ తర్వాత మామూలుగా సబ్బుతో ఉతికేస్తే చాలు.

✳ టానిక్ మరకలయినట్లయితే గోళ్లరంగు తొలగించడానికి ఉపయోగించే అసిటోన్ వాడితే సులువుగా పోతాయి.

✳ పండ్ల రసం పడిన చోట నిమ్మరసం రుద్ది దానిపై ఉప్పు అద్దాలి. కాసేపు అలాగే ఎండలో ఆరబెట్టి ఉతికేయాలి.

✳ కోకో, చాక్లెట్ మరకలు అంటిన దుస్తుల్ని బొరాక్స్ పొడి కలిపిన వేడినీటిలో నానపెట్టి తర్వాత సబ్బుతో ఉతికేస్తే చాలు.

✳ గ్రీజు మరకలు పడిన దుస్తులను వేడినీటిలో సబ్బుపొడివేసి నానబెట్టి ఉతికేస్తే ఇట్టే తొలగిపోతాయి.

✳ దుస్తులపై రక్తం పడగానే చల్లని నీటితో ఉతికేయవచ్చు. మరకగా మారితే మాత్రం గోరువెచ్చని నీటిలో నానబెట్టి సబ్బుతో ఉతకాలి.

## కృతజ్ఞతలు

మీరిస్తున్న ప్రోత్సాహం, గ్రీటింగ్స్ చూస్తుంటే హృదయం సంతోషిస్తుంది. ఆర్టికల్స్ ఐతే నన్ను ఉప్పొంగజేస్తాయి. కొందరు తమ గ్రీటింగ్స్‌ను చిత్తుకాగితాలవంటి వాటిపై కూడా రాసిస్తున్నారు. అయినా సరే, ప్రభువు మా 'లో' ఉంచిన 'తనప్రేమను' బట్టి వాటిని 'సంతోషంగా' స్వీకరిస్తూ ప్రచురించుటకు ఇష్టపడుతున్నాం. ఎందుకంటే అవి వ్రాయుటకు పూనుకొన్న మీ ప్రేమే దానిక్కారణమని మేం భావిస్తున్నాం. ప్రత్యేక సంచిక కోసం సహకరిస్తున్న వారందరికి మా కృతజ్ఞతలు తెలుపుతూ.......

క్రీస్తునందు మీ సహోదరుడు -వై కనకరాజు

**చర్చి అనే నాలుగ్గోడల మధ్య గొప్పోడివే?! మరి వీధిలో నీ సాక్ష్యమెలా ఉంది?**

*ప్రశ్న :* ఇక్కడేం చేస్తున్నారు.
*జవాబు :* పరిచర్య!
*ప్రశ్న :* అంటే ?
*జవాబు:* పరిచర్య!!
మళ్లీ అదే జవాబు

**మినిస్ట్రీ అధిపతుల యొద్దే ఎల్లప్పుడుంటున్న వారినెవరినైనా ప్రశ్నిస్తే అనేక చోట్ల జవాబులిలాగే వస్తుంటాయి! ప్రశ్నించిన వారిని అనేక సంశయాల్లో పడేస్తాయవి. ఆయా ప్రశ్నలకు సమాధానమిచ్చేది అలాగేనా? కాకపోతే మరెలా చెప్పాలి.**

*వివరణ ప్రత్యేక సంచికలో....*

★ మనుష్యులు నిన్ను గూర్చి మిక్కిలి గొప్ప సంగతులు చెప్పుకొందురు



క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

బైబిల్లో అవసరాలను గూర్చి అడిగి పొందుకున్న వారు కోకొల్లలుగా ఉన్నారు. వారి అవసరాలు ఏవైనాసరే దేవుడు వాటిని తీర్చాడు. క్లుప్తముగా వాటిని పరిశీలిద్దాము. పాపముల విషయమై ఒప్పించడానికి "నా దోషములెన్ని? నా పాపములెన్ని? నా అతిక్రమమును నా పాపమును నాకు తెలియజేయుము'' -(యోబు 13:23). -"దేవా నన్ను పరిశోదించి నా హృదయమును తెలుసుకొనుము. నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసి కొనుము. నీకాయాసకరమైన మార్గము నా యందున్నదేమో చూడుము. నిత్య మార్గమున నన్ను నడిపింపుము." -(కీర్తన 139:23,24). -(కీర్తన 26:2) -"యెహోవా నన్ను పరిశీలించుము నన్ను పరీక్షించుము, నా అంతరింద్రియములను నా హృదయమును పరిశోదజంచుము'' -మన హృదయములెంతో మోసకరమైనవి గనుక ఎంతో భారముగా ప్రార్థించి దేవుని సన్నిధిలో కనిపెట్టి మనం ఎలాంటి వారమో తెలిసికొని ఒప్పుకొని పాపరహితముగా ఉన్నప్పుడే అంగీకరించబడతాము. పాపరహితుడిగా చేయమని ప్రార్థించడం కన్న బలమైన వ్యక్తిగత అవసరం ఏముంది?

## *పాపాన్ని కడిగి పవిత్రపర్చునట్లు*

-"యెహోవా నా పాపము బహు ఘోరమైనది. నీ నామమును బట్టి దానిని క్షమించుము'' -(కీర్తన 25:11) -"నా బాధను నా వేదనను కనుగొనుము. నా పాపములన్నింటినీ క్షమింపుము'' -(కీర్తన 25:18) - "నా అతిక్రమములన్నిటి నుండి నన్ను విడిపింపుము. నీచులకు నన్ను నిందాస్పదముగా చేయకుము.'' -(కీర్తన 39:8) -''దేవా నీ కృప చొప్పున నన్ను కరుణించుము నీ వాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములు తుడిచివేయుము. నా దోషము పోవునట్లు నన్ను బాగుగ కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్ర పరచుము." -(కీర్తన 51:1,2) -"నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము. హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము.'' -(కీర్తన 51:7) ఇవి సాధారణ ప్రార్ధనలే కాని మహత్తరమైనవి. వీటిని రాస్తున్న నేను చాలా సార్లు వాటిని గురించి ప్రార్థించినాను. నా పాపం కూడ గొప్పదే. వ్యక్తిగత ప్రార్ధనలు అంతరంగా పురుషునిలో లోతుగా జరిగే ప్రార్ధనలు, పెదవులతో ఉచ్చరించే వారికివి అర్థం కావు. ఇవి అంతరంగ ఉచ్చారణ.

## *దైవిక జ్ఞానము కోసం*

''చూడుము ఈ ప్రజలను తోడుకొని పొమ్మని నీవు నాతో చెప్పుచున్నావు గా ని నాతో ఎవరిని పంపెదవో అది నాకు తెలుపలేదు. నీవు - నేను నీ పేరు పెట్టి నిన్నెరిగి యున్నాననియు నా కటాక్షము నీకు కలిగినదనియు చెప్పితివి గదా. కాబట్టి నీ కటాక్షము నా యెడల కలిగిన నీ కటాక్షము నా యెడల కలుగునట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలిసికొందును చిత్తగించుము ఈ జనము నీ ప్రజలేగదా! అనెను." -(నిర్గమ 33:12,13) - ''యెహోవా నీ మార్గములను నాకు తెలియజేయుము. నీ త్రోవలను నాకు తేటపరచుము. నన్ను నీ సత్యమునసుసరింపజేసి నాకు ఉపదేశము చేయుము ః. నీవే నా రక్షణకర్త యైన దేవుడవు. దినమెల్ల నీ కొరకు కనిపెట్టుచున్నాఉ." (కీర్తన 25:4,5) -"నీవే నా దేవుడవు నీ చిత&ఆతనుసారముగా ప్రవర్తించుటకు నాకు నేర్పుము. దయగల నీ ఆత్మ సమ భూమి గల ప్రదేశమందు నన్ను నడిపించును గాక" - (కీర్తన 143:10). ప్రార్ధనా బడిలో మనం ఎదగాలంటే ఎవరికి విజ్ఞాపన చేస్తున్నామో ఆయన్ని లోతుగా తెలిసికొని ప్రత్యామ్నాయాలు ఏమి పెట్టుకోకుండా స్పష్టముగా చనువుగా అడగగలగాలి.

## *వ్యక్తిగత ఉజ్జీవము*

చాలమంది దేవునితో నడుస్తూ ఎక్కడో తప్పిపోయి సొంత వ్యాపకములలో పడిపోతారు. అలాంటి వారికి ఉజ్జీవం కావాలి. వారు ప్రార్థించాలి. అది వారి అవసరము. -"నా ప్రాణము మంటిని హత్తుకొను చున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రతికింపుము." - (కీర్తన 119:25). -"వ్యర్థమైన వాటిని చూడకుండ నా కన్నులను త్రిప్పివేయుము. నీ మార్గములలో నడుచుకొనుటకు నన్ను నడిపింపుము." - (కీర్తన 119:37)

(ఇంకావుంది)



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి


# ఆరాధన నాయకులు-నాయకుల ప్రత్యేక మూడు దినముల శక్తివంతమైన సదస్సు

**Bro. Kripal Mohan Muppena** Song of Hope Ministries ఆధ్వర్యంలో జరగనున్న

# Bridge Conference

- ➤ Leadership Training
- ➤ Worship Leading
- ➤ Advanced Music Skills
- ➤ Workshops on All Music Instruments
- ➤ Song Writing, Film Making
- ➤ Sound Engneering

Reg. Fee 1000/- Last Day of Reg. Before 15 of July

*Speakers*

Bro.Kripal Mohan  Past. Damy Modi
Past. John Praveen  Bro. Jubal Mohan

Contact : Phone No. 9247318555, 9866472642

వాయిద్యాలలో మరింత ప్రావీణ్యత కొరకు స్కిల్స్ నేర్పబడును

*Date:*
sept. 9th -11th 2009.

*Registration fee will include....*

- ➤ Stay for 3 days at OM India Sec-bad
- ➤ Breakfast, Lunch And Dinner
- ➤ Workshops & Teaching Material

*Venue* : OM India, jeedimetla, secunderabad


లోకోక్తులు

❋ వ్యభిచారులంటే డబ్బుకి అమ్ముడుపోయే ఆడవారే కాదు. భక్తికి చెందిన బాహ్యచిహ్నాలని ధరించి, భక్తులుగా చాటుకుంటూ, భక్తిలేనివారు కూడా.

❋ స్నానంతో దేహం జ్ఞానంతో బుద్ధి శుభ్రపడుతుంది. దానంతో ధనం పవిత్ర మవుతుంది. ప్రేమతో హృదయం నిర్మలమవుతుంది.-మహాత్మగాంధీ


## క్రైస్తవనాడు చందాదారులకు...!

మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు,
పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు,
ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు
తదితర ప్రకటనలన్నీ .....

ఉచితం!

చందాదారులు కానివారికి...!
ఒక ప్రకటన కేవలం 50/- మాత్రమే
(30 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.



యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్



# SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES

SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15


★ నీకు వెలుగు వచ్చియున్నది. లెమ్ము తేజరిల్లుము యెహోవా మహిమ నీ మీద ఉదయించెను

## క్రైస్తవనాడు కృతజ్ఞతలు తెలుపుతోంది

*క్రైస్తవనాడును బలపరుస్తూ సహకరిస్తున్నవారు:*

బ్రదర్ శ్రీ కోట సుబ్బారెడ్డి గారు మరియు కుటుంబం *(అనకాపల్లి).*
శ్రీయుతులు వి.కృష్ణప్రసాద్ గారు.
*(కిరణకృష్ణ రియల్ ఎస్టేట్స్ & కన్స్ట్రక్షన్స్ హైద్రాబాద్/విశాఖ).*

*మమ్మల్ని ఎరుగకపోయినా కేవలం క్రైస్తవనాడు పాతపేపరును చూసి లేక విని సహకరించిన వారు:*

బ్రదర్ ఎస్. భానుమూర్తి గారు, లాసన్స్‌బే కోలని, విశాఖ.
బ్రదర్ డి. రాజారావు గారు (ఇంజినీర్), సీత్తమ్మధార, విశాఖ.
బ్రదర్ మన్యం పాపారావు గారు ఇండస్ట్రియల్ ఎస్టేట్, విశాఖ.

*రచనలతో సహకరిస్తున్నవారు :*

పాస్టర్ మాదం భాస్కర్ గారు, కడపజిల్లా.
బ్రదర్ సైమన్ డేనీ గారు, విశాఖ.
పాస్టర్ జె. స్టీవెన్ గారు, విశాఖ.
*బ్రదర్ స్టీఫెన్ సుందర్ గారు, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, గుంటూరు*
సిస్టర్ వి. పద్మావతి గారు (హెచ్.ఎం.) నక్కపల్లి.

*తమ పరిచర్యలను తెలుపుతూ సహకరిస్తున్నవారు:*

రెవ.డా.ఎం.ఎ.పాల్ గారు క్రైస్ట్‌చర్చి, విశాఖ.
రెవ.పి. యేసుపాదం గారు, బేతని చర్చి, పి.ఎం.పాలెం.
పాస్టర్ ఎం. మోహనరావు గారు,*(సి.సి.ఎమ్. మినిస్ట్రీస్ డైరెక్టర్, తగరపువలస).*
*రెవ. డా. పి.జె. స్టీఫెన్ పాల్ గారు, గోపాలపట్నం.*
*రెవ.డా. జోసఫ్ ప్రకాష్ గారు, నజరేన్ మినిస్ట్రీస్, విశాఖ.*
*రెవ.డా. లూక్ గారు హోలీఫైర్ మినిస్ట్రీస్, కంచరపాలెం,విశాఖ.*
రెవ.టి.డి.యస్. కుమార్ గారు, బాప్టిస్ట్ చర్చి, యలమంచిలి.
సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ గారు & రెవ.డా. బి. డేవిడ్ కిరణ్ కుమార్ గారు, సాల్వేషన్ చర్చి, అడ్డురోడ్డు, విశాఖజిల్లా.
రెవ.ఎం.ప్రీతమ్ లూక్ గారు, లూక్ నర్సింగ్ సంస్థలు, విశాఖపట్నం.
రెవ.ఎం. ఆశీర్వాద్‌లూక్ గారు,గాయకులు & మ్యూజిక్ డైరెక్టరు, హైద్రాబాద్.
రెవ.డా.సి.హెచ్. అర్జునరావు గారు, విజన్ నేటివ్స్ కొమ్మాది, మధురవాడ.
బ్రదర్ ఎం.సామ్యూల్ రాజు గారు, చర్చ్ కాంప్లెక్స్, బిక్కవోలు.
పాస్టర్ ఎస్. పరమానందం గారు & బ్రదర్ ఎలీషా ఆనంద్ గారు, బ్రదర్ శ్యామ్ ఆనంద్ గారు, బెతెస్థ చర్చి టి.సిపాలెం, విశాఖ.
పాస్టర్ ఎ.రవిబాబు గారు, గాజువాక.
పాస్టర్ ఎస్. రాజు గారు & పాస్టర్ ఎస్.రవిబాబు గారు,జి.పి.డబ్ల్యు.ఎ.
రెవ.డా. జాకబ్ సుబ్బారావు గారు, విశాఖ.
బ్రదర్ శేఖర్ గారు, కిరణ్ క్రిష్ణ రియల్ ఎస్టేట్స్, విశాఖ.
రెవ.డా. ఎం. దేవదాస్ గారు & రెవ.శ్రీమతి ఎం. సరోజినీ దేవదాస్ గారు, క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్, అచ్యుతాపురం, విశాఖ.
రెవ. డా. శ్రీమతి విజయా చిత్రాంజన్ గారు,వికాశ్ నగర్, గాజువాక.
రెవ.డా. జె. ప్రేమ్ చంద్ గారు, విశాఖ.
బిషప్ జి. పరిశుద్ధబాబు గారు, మచిలీపట్నం.
పాస్టర్ వేల్పుల సత్యనారాయణ గారు, అగాపే మినిస్ట్రీస్,ఉత్తరాంధ్ర శాఖ.

*ఫెలోషిప్ తరపున ఆదరించిన/ఆదరిస్తున్న వారు :*

బిషప్ డా. కె. జాన్ పీటర్ గారు, యుపిఎఫ్ డబ్ల్యూఎ. విశాఖ.
బ్రదర్ జోసఫ్ అబ్దుల్ గారు, గ్రేస్ మినిస్ట్రీస్, గాజువాక.
బ్రదర్ తాజుద్దీన్ మసీహ గారు. మసీహా మినిస్ట్రీస్, విశాఖపట్నం.
బ్రదర్ వై. రామ్మోహనరావు గారు, ఎం.వి.పి.,విశాఖపట్నం.
రెవ. బి. భాస్కర్ రాజు గారు, కొమ్మాది, మధురవాడ.

*ఒకనాటి /నేటి జతపనివారలు.....*

*బ్రదర్ కె. నిత్యానందం గారు, పాలఖండ్యాం, శ్రీకాకుళం*
*బ్రదర్ వి. ప్రసాద్ పాల్ గారు, ఫార్మాసిటీ, విశాఖపట్నం*
*పాస్టర్ ఎలీషా గారు, కళానగర్ , మధురవాడ, విశాఖపట్నం*
*రెవ. జె. స్టీవెన్ గారు, ఆరిలోవ, విశాఖ*
*పాస్టర్ అనుగ్రహం గారు, ఆర్.కె.పురం, విశాఖ.*
*బ్రదర్ డి. ఐజక్ గారు (నానిబాబు), ఆరిలోవ, విశాఖ.*
*పాస్టర్ గమలీయేలు, లీలావతి దంపతులు, చంద్రయ్యపేట, శ్రీకాకుళం*
*పాస్టర్ వై. వెంకటరెడ్డి, నిర్మల దంపతులు, పొందూరు*

*బ్రదర్ వి. పాల్‌రెడ్డి గారు, యలమంచిలి, విశాఖ.*
*సీనియర్ పాస్టర్ జడ్సన్ ఐజక్ గారు, విశాఖ.*
*బ్రదర్ జి. రాజేష్ బాబు గారు, మిర్యాలగూడ/ నల్గొండ .*
*బ్రదర్ సి హెచ్. సూర్యనారాయణ గారు,క్రీస్తు సంఘం, చీపురుపల్లి.*

***మరి ముఖ్యంగా బైబిల్ సంగతులను గూర్చి లోతుగా ఎరిగేందుకు చర్చలు సాగించిన వారందరరికి నా కృతజ్ఞాతాపూర్వక అభినందనలు. -ఎడిటర్***


*మొదట్లో సహకరించిన బ్రదర్ పురుషోత్తం గారు, (గాజువాక) ఈ మధ్యే ప్రభువునందు నిద్రించారని తెల్సింది. మా ఈ లోక ప్రయాణానంతరం ప్రభువు సన్నిధిలో ఆయన్ను చూస్తామని నమ్ముతున్నాం.- వై.కె.రాజు ఫ్యామిలీ*

**క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ ఎం. మోహనరావు గారు సంపూర్ణ రాత్రి ప్రార్థనను గూర్చి ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్‌లో చెప్పిన కొన్ని మాటలనుండి ఉద్భవించిన**

# ప్రార్థన దేవుడెందుకు వినరు?!

**రెవ.డా. పి.జె. స్టీఫెన్ పాల్ గారు చేసిన అనేక బోధనల నుండి సంచలనాత్మక విషయాలు ఆథ్యాత్మికంగా బలపడేందుకు క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం.**

**క్రైస్తవనాడు ప్రత్యేక సంచికలో.... మన ఆథ్యాత్మిక మేలుల కోసం**



ప్రతి సంవత్సరం అనితర సాధ్యంగా క్రిస్మస్ జరిపిస్తూ బీదలకు అన్నవస్త్ర దానాలు చేస్తూ ప్రభువైన యేసుక్రీస్తును మహిమపరుస్తున్న కిరణ్ క్రిష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ శ్రీయుతులు

గా॥ **శ్రీ వి. క్రిష్ణ ప్రసాద్** గారు & ఫ్యామిలీ మరియు కార్యాలయ సిబ్బందికి

**క్రైస్తవనాడు కృతజ్ఞతలు తెలుపుతోంది**

విశాఖలో... ప్రతి నెల ఆఖరి శనివారం

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి ప్రసంగాలు!



**కళాభారతి ఆడిటోరియం,** మద్దిలపాలెం


**సా॥ 6 గం॥ల నుండి**

అందరూ ఆహ్వానితులే...

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల 2వ మంగళవారం రాత్రి మున్సిపల్ కళ్యాణమండపం, మల్కాపురం (మెయిన్‌రోడ్ ప్రక్కన) సంపూర్ణ రాత్రి ప్రార్థన జరిపించబడును. కావున కాపరులారా! మీ సంఘములతో తరలిరండి.

*వివరములకు:* 94403 70891, 98498 60994



ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్ యం. మోహనరావు
డైరెక్టర్- క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్
మరియు స్థానిక సంఘముల సహకారంతో....

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

- వర్షబిందువులు భూమిని చేరిన తరువాత అల్ప ఉష్ణోగ్రతల వల్ల మంచు కణాలుగా మారితే వాటిని గ్లేజ్ అని పిలుస్తారు.
- సముద్ర వంతెనలు తరంగ క్రమక్షయం ఫలితంగా ఏర్పడతాయి. 'కాబు' ఆదిమ తెగ సమత్రా ద్వీపంలో నివసిస్తుంది.
- 'డెత్ వ్యాలీ లేదా మృతలోయ' సోన్‌రాన్ ఎడారిలో ఉంది.
- కార్టెరా అగ్నిపర్వతం అత్యంత ఎత్తుకు వాయువును, లావాను ఎగజిమ్ముతుంది.
- మెర్కల్లీ స్కేలు భూకంపాల తీవ్రతను వివరిస్తుంది.
- నదీ ప్రవాహ మార్గంలో త్రిభుజాకారంలో ఏర్పడే నిర్మాణాలను స్పర్స్ అంటారు.
- హిమగర్తాలను తొలుత కనుగొన్నది 'ఎసిరామ్‌సే'
- సూర్యకిరణాలు భూమిని హ్రస్వ తరంగాల రూపంలో చేరతాయి.
- ప్రపంచంలో అతి పెద్ద చమురు శుద్ధి కర్మాగారం అబదాన్ లో ఉంది.
- అత్యంత పురాతన భవనం - బీహార్‌లోని పిప్రఛివా స్థూపం
- చేప శ్వాసావయవాలు మొప్పలు
- కప్ప నీటిలో ఉన్నప్పుడు శ్వాసావయవంగా పనిచేసేది చర్మం
- గాలిని నిరోధించి, వెలుతురు మరియు వేడి నిచ్చుటకు చల్లని ప్రదేశాలలో ఇండ్ల గోడలు గ్లాసుతో నిర్మిస్తారు.
- పండ్ల రసాలు చెడకుండా నివారించే రసాయనం పొటాషియం మెటాబైసల్ఫైట్.

## చరిత్ర

- ప్రచ్ఛన్నయుద్ధ కాలాన్ని ప్రస్ఫుటంగా తెలిపే సంఘటన రష్యా ఓటమి.
- తొలి దేశీయ చలనచిత్రం - రాజా హరిశ్చంద్ర, దీనిని నిర్మించిన వారు దాదాసాహెబ్ ఫాల్కే. ఇది మూకీ చిత్రం.
- అత్యంత పురాతనమైన చర్చి కేరళలోని త్రిచూర్ జిల్లా పలయుర్ వద్ద ఉన్న సెయింట్ థామస్ చర్చి. దీన్ని క్రీ.శ. 52లో నిర్మించారు.
- తొలి సాధారణ ఎన్నికలు -1952లో జరిగాయి.
- అత్యంత పొడవైన ఆనకట్ట ఒరిస్సాలోని మహానదిపై నిర్మించిన హిరాకుడ్
- మొట్టమొదటి రాజ్యం సిసునాగ రాజ్యం. స్థాపించినవారు సిసునాగ. ఇది మగధ అంతటా విస్తరించి ఉన్నది. దీనిని క్రీ.పూ. 646లో రాజ్‌గిర్ రాజధానిగా స్థాపించారు.
- ఎన్నికలలో అత్యంత భారీ మెజారీటి సాధించిన వారు - 1991లో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు 5,80,297 ఓట్ల మెజారిటీతో బి.జె.పి. అభ్యర్థి బంగారులక్ష్మణ్‌పై విజయం సాధించారు.
- అతి ఎక్కువ జనాభా కలిగిన నగరం -ముంబాయి.
- తొలి కళాశాల - కలకత్తాలోని ఫోర్ట్ విలియం కళాశాల
- జిప్సమ్ అత్యధికంగా లభించు రాష్ట్రం -రాజస్థాన్
- తొలి టాకీ చిత్రం - ఆలంఅరా. దీని నిర్మించింది ఆర్దెశిర్ ఇరాని

## జి.కె.

- పరస్పరం అత్యంత పొడవైన సరిహద్దు కలిగిన దేశాలు అమెరికా, కెనడా 6,416 కి.మీ. మేర సరిహద్దును కలిగి ఉన్నాయి.
- భారత్ 90కి పైగా దేశాల్లో సాఫ్ట్‌వేర్ సేవలను అందిస్తోంది.
- ప్రపంచంలో 10 లక్షలకు మించి జనాభా ఉన్న నగరాలు దాదాపు 300.
- 1752 నుంచి ఇంగ్లాండ్ దాని వలస దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్‌ను అనుసరిస్తున్నాయి.
- ఒక్కో పట్టుపురుగు నుంచి దాదాపు 300 మీటర్ల పొడవు దారం తీయవచ్చు.
- రోల్ రాయిస్ కార్ల తలసరి వినియోగం హాంకాంగ్‌లో ఎక్కువ.
- ఆరు కాళ్ల జంతువుల్లో బొద్దింక అత్యంత వేగంగా అనగా సెకనుకు మీటరు దూరంతో కదులుతుంది.
- అమెరికా జాతీయ పక్షి గద్ద.
- నలుపలకలుగా లేని జాతీయ జెండా కలిగిన దేశం నేపాల్ మాత్రమే. హిందూ సంప్రదాయ జెండా నమూనా ఆధారంగా దీనికి రూపునిచ్చారు.
- అరుదైన పుస్తకాల సేకర్తను బిబ్లియోఫైల్ అనీ అటువంటి పుస్తకాల విక్రేతను బిబ్లియోపోల్ అనీ పిలుస్తారు.
- గాలి వేగాన్నీ, ఒత్తిడినీ లెక్కించడానికి ఉపయోగించే సాధనాన్ని 'ఎనెమోమీటర్' అంటారు.
- ప్రఖ్యాత టైమ్ మ్యాగజైన్ 1931 సంవత్సరానికి 'మ్యాన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు మహాత్మాగాంధీని ఎంపిక చేసింది.
- అంతరిక్షయానం చేసిన ఏకైక దంపతులు జాన్ డేవిస్, మార్క్ లీ. 1992లో 'ఎండీవర్' అంతరిక్ష నౌకలో వీళ్లు వెళ్లారు.

బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే....

ధుర్భోధకులకు చెక్ పెట్టే...?!

# “దేవుని జ్ఞానము చెప్పినదేమనగా”

*గత సంచికలో నేఫీలీయులపై వివరణ కొంత ఇచ్చాం. దాన్ని కొందరు వ్యతిరేకిస్తూ స్పందిస్తున్నారని, మరికొన్ని చోట్ల తర్జనభర్జనలు జరుగుచున్నాయని మా వినికిడికి వచ్చింది. ఆ రచనపై ఎవరైనా తమ స్పందననైనా, ఖండనాపూర్వక విమర్శనైనా మాకు నిరభ్యంతరంగా వ్రాయొచ్చు. వాటిని మేము ఇదే చోట ప్రచురిస్తాం. దానిపై తగు వివరణా ఇస్తామని సవినయంగా తెలియజేస్తున్నాం. సత్యం అందరికీ తెలియాలన్నదే మా ఆకాంక్ష. అభిప్రాయాలు, ఖండనలు మాకందిన తర్వాత అవి ప్రకటించి వాటికి జవాబులిస్తూ వీలును బట్టి దాని తర్వాత అంశాలు తదుపరి సంచికల్లో ఇస్తాం. అందుక్కారణం ప్రత్యేక సంచిక చేస్తుండుటయే! పాఠకులు గమనించ సహకరించ మనవి.*

## శ్రమలు?

శ్రమలు లేని క్రైస్తవులుంటారా? క్రైస్తవులే కాదుగాని శ్రమల్లేని మానవులే ఉండరు. అందరికి శ్రమలున్నను లేక వచ్చినను... శ్రమలయందు ఆనందించాలని బైబిలు క్రైస్తవులకు చెబుతుంది. ఎందుకంటే మనకంటే యేసుక్రీస్తు ఎక్కువగానే శ్రమలనుభవించారని లేఖనాలు బయల్పరుస్తున్నాయని గ్రహించాలి. మన స్వయంకృతా పరాధముల వల్ల వచ్చే శ్రమలకు... యేసుక్రీస్తు విషయంలో మన జీవితాల్లో అనుమతించబడుతున్న శ్రమలకు చాలా తేడా ఉంటుంది. కాబట్టి మనమే విధమైన శ్రమల్లోనున్నామో గ్రహించుట అతి ప్రాముఖ్యం. ఎట్టి శ్రమలనుండైనా మనల్ని విడిపించగల వారే మన తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు వారు. ఇందులో మనకెట్టి సందేహమును అక్కర్లేదు. అయితే క్రీస్తుకొరకైన శ్రమలలో మనము ఆనందిస్తే తర్వాతి దినాల్లో వెంటనే తన మహిమతో మనల్ని ఆయనే ఘనపర్చగలరు. అందుకెన్నో ఉదాహరణలు బైబిల్లో చూడగలం. ఆయన శిష్యులు, పౌలు మొదలగువారెందరో క్రీస్తు కొరకు శ్రమలను అనుభవించారు. కాబట్టే వారు నాటి నుండి నేటి వరకు అనేకులచే ఘనపర్చబడుతున్నారు. బైబిలు భూమిపై ప్రకటించ బడుతున్నంతవరకు వారికా మహిమను దేవుడే ఇచ్చారు. వారందరు యేసుక్రీస్తు కొరకు శ్రమలనుభవిస్తే... యేసేమో దేవుని వాక్యమై, దేవుని రాజ్యం కొరకు శ్రమలనుభవించారు. ఇది మరి ఘనమైన సంగతి. కాబట్టె లోకంలో ఆయన మరెక్కువ ఘనపర్చ బడుతున్నారు. శ్రమలను గూర్చి బైబిల్లోనున్న కొన్ని వాక్యాలను వరుసగా చూద్దామా మరి!......

*పేతురు మాటల్లో దైవోద్దేశం*

★ **తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలు పరచబడబోవు మహిమలో పాలివాడను**

*పౌలు మాటల్లో....*

★ **అనేక పర్యాయములు చెరసాలలలో ఉంటిని; అపరి మితముగా దెబ్బలు తింటిని, అనేక మారులు ప్రాణాపాయములలో ఉంటిని..... ముమ్మారు ఓడ పగిలి శ్రమ పడితిని......** ఇత్యాధి శ్రమలను గూర్చి అనేకం ఆ చోట చదువగలం.

*యేసుని గూర్చి.....*

★ **ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొనెను.** అని పౌలుచే వ్రాయబడింది.

*మోషేను గూర్చి ....*

★ **ఐగుప్తు ధనముకంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప “భాగ్యమని”.....**



*దావీదు మాటల్లో....*

★ ***నీ అభిషిక్తుని నడతల మీద వారు మోపుచున్న నిందలు.....*** *అని లేఖనాల్లో చూడగలం.*

అబ్రహాము మొదలు దావీదు తదితరులెందరో అనేక శ్రమలనోర్చి దేవుని ఆశీర్వాదం పొందినవారుగా చూడగలం. శ్రమల్లో సంఘం ఉన్నట్లు అ.కా. లో చదువగలం. అలాగే ఈకాలంలో ఉన్న మనకు శ్రమలు సంభవిస్తాయి. అందుకు నిదర్శనంగా వ్రాయబడిన లేఖనాలు చదువుదాం......

★ **క్రీస్తు శరీరవిషయములో శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి.**

★ **ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్ని వంటి మహాశ్రమను గూర్చి మీకేదోయొక వింత సంభవించునట్లు ఆశ్చర్య పడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడునప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి.**

*గమనిక : ఈ శీర్షికలో ఇవ్వబడుతున్న ప్రతి విధమైన వివరణపై సందేహాలున్నా, ప్రశ్నలున్నా మాకు వ్రాయండి. తప్పక ప్రచురిస్తాం. తగు జవాబు ఇదే చోట మరింతగా సత్యము అందరూ ఎరిగి బలపడేందుకు ఇస్తాం. మా కొరకు ప్రార్థన చేయుడి.*


*- వైకెయార్*




## వధువు కావలెను

బ్రాహ్మణ కులమునుండి క్రైస్తవునిగా మారి విశాఖపట్నంలో 60 లక్షల ఆస్తిపరుడై వ్యాపారములో నెలకు 40 నుండి 60 వేలు పంపాదించుకొనుచున్న 31 సం॥ల అందమైన యువకునికి తగిన యోగ్యతలు గల వధువు కావలెను

సంప్రదించండి : 94 401 201 94




ప్రసంగిస్తున్న రెవ. జి.డా.లూక్

రెవ. దేవరాజ్, పాస్టర్ పరమానందం



బ్రదర్ ఎలీషా ఆనంద్



బ్రదర్ సామ్యూల్ ఆనంద్

**పా**స్టర్ పరమానందం మరియు బ్రదర్ ఎలీషా ఆనంద్‌ల ఆధ్వర్యంలో ఉజ్జీవ మహాసభలు ఘనంగా జరిగాయి. పాస్టర్ పరమానందం ప్రతి ఆదివారం ఆరాధన జరిపే కళ్యాణ మండపంలోనే సభలు జరిపారు. ముఖ్య ప్రసంగీకునిగా రెవ. జి. దేవరాజు (విజయవాడ) ఆహ్వానించబడ్డారు. సభాకార్యక్రమాన్ని విశాఖలో నున్న ప్రముఖ క్రైస్తవనాయకుడు, జీజస్ హీల్స్ మినిస్ట్రీ అధినేత రెవ. డా. లూక్ నడిపించారు. మరో ప్రముఖ నాయకుడు జాన్‌సంగ్ పాల్గొన్నారు. పాస్టర్ పరమానందం కుమారులైన బ్రదర్ ఎలీషా ఆనంద్,బ్రదర్ సామ్యూల్ ఆనంద్‌లు పర్యవేక్షించారు. సంఘ విశ్వాసులు పరిసర ప్రాంత క్రైస్తవులందరు పాల్గొన్నారు. పాస్టర్ పరమానందం మరియు వారి కుమారులు ప్రతి సంవత్సరం ఇటువంటి సభలు వీలును బట్టి అనేక జిల్లాల్లో కూడా జరుపుతుంటారని విశ్వాసులు చెప్పున్నారు.



ప్రసంగిస్తున్న రెవ. జి. దేవరాజ్

పాస్టర్ జాన్ సంగ్

పాస్టర్ పరమానందం



ప్రార్థనలో పాస్టర్ పరమానందం వేదికపై ఆసీనులైనవారు రెవ. డా. లూక్, & రెవ. జి.దేవరాజ్




హాజరైన విశ్వాసులు

# ఆశ్చర్య పోకండి! ఇది చర్చే!!

సంపూర్ణ వివరాలు ఆగస్టులో.....









పైన మీరు చూస్తున్నవి పిచ్చి మొక్కల మధ్యనున్న పురాతన సమాధులు. వాటిల్లో బైబిలు తెలుగు తర్జుమాధారుల సమాధులు ఉన్నవని వినికిడి. ఆ వివరాలతో పాటు వాల్తేరు సెమెట్రీ (సమాధుల దొడ్డి) బోర్డు పాత కార్యవర్గం చేసిన పనులు మరియు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ విశేషాలు తదుపరి సంచికల్లో......

ఉత్తరాంధ్ర

## బాప్టిస్ట్ సంఘాలు?

- ❑ ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ సంఘం చీలిపోయిందా?
- ❑ రెండు గ్రూపులైందా?
- ❑ లేక అనేక గ్రూపులైందా?
- ❑ ఏంటా కథాకమామీషు?

**ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ సంఘాల సమావేశాలు, తదితర అంశాల వివరాలు**

*తదుపరి సంచికల్లో....*

## అపోహలొద్దు!

*ప్రభువునందు ప్రియులకు,*

క్రైస్తవనాడు రాతల్లో బైబిలుకు భిన్నమైనవి కన్పడితే?! తెలియజేయండి. బైబిలుకు వ్యతిరేకంగా ఏవైనా పొరబాటున వస్తే?! సరిచేసుకుంటాం! బైబిలుకు అనగా యేసుక్రీస్తుగా వ్యతిరేకంగా జీవించి మనుగడ సాగించలేరెవరూ! కాబట్టి మమ్మల్ని లేఖనాలే నడపాలి. వ్యక్తులు, వారి ఆలోచనలు, ఉద్దేశాలు కాదు. మా హృదయంలో క్రీస్తుకే ప్రథమ స్థానం. మనుష్యులకు కాదు! కాబట్టే అందర్నీ ప్రేమిస్తాం. వ్యక్తి ఆరాధన మాకులేదు. మేము దేవుని శక్తినే ఆరాధించువారము. మమ్మల్ని ఎవరైనా కదిపితే మాటల్లోను, చేతల్లోను మా హృదయంలో నిండుకొన్న యేసుక్రీస్తు వారిని గూర్చే ఎక్కువగా వింటారు, చూస్తారు. అవే మా విజయకారణం. క్రైస్తవనాడుకు మనుష్యుల యెడల పక్షపాతంలేదు. దేవుని వాక్య పక్షాన పక్షపాతులమై ఉంటాం. అందుకోసం మాత్రమే మా పోరాటం! అదే మా ఆరాటం!! వ్యక్తిగత విమర్శలు చేయుట క్రైస్తవనాడుకు చేతగాదు. అనవసరంగా వ్యక్తిగత విమర్శలు చేయం! అలా చేస్తే సేవకు ఆటంకం. సేవ ఎవరిదీ కాదు. సేవ దేవునిది. దేవుని సేవ విరాజిల్లాలి. అందుకే లేఖనాల ప్రకారం సద్విమర్శలు మాత్రమే చేస్తాం. వాక్య వ్యతిరేక బోధలు ఎవరిలో ఉన్ననూ వారే మారాలి. వాక్యాన్ని మార్చలేరు. ఒకనాడు నిజమనిపించింది అనుభవంలో తప్పని తెలియవచ్చు. ఇది అందరికీ సహజాతి సహజం. అలా ఎన్నటికీ ఎప్పటికీ తప్పనిపించనిది కేవలం దేవుని వాక్యమే. అందుకే మన ప్రభువైన యేసుక్రీస్తు 'నీ (దేవుని) వాక్యమే సత్యము' అన్నారు. -ఎడిటర్

### క్రైస్తవనాడు కృతజ్ఞతలు తెలుపుతోంది

తమ సంఘం తరపున మమ్మెంతగానో ఆధరిస్తున్న
**శ్రీ బొచ్చ మనోహర కుమార్, శాంతాదేవి గారి ఫ్యామిలీ.**

క్రైస్తవనాడు తొలినాళ్లలో తమ ప్రాంతంలో ఎడిటర్ వై.కె.రాజు ప్రసంగంతో సువార్త కూటమి పెట్టించిన పాస్టర్. కొలగాని శ్రీనివాసరావు గారు, టి.సిరసపల్లి, అనకాపల్లి.

### మీకు తెలుసా!

- ❁ అమెరికాలో క్రెడిట్‌కార్డులు 70 కోట్లు. ఆదేశ జనాబా కంటే రెండింతలు(ట!)
- ❁ హిట్లర్‌కి ఇష్టమైన సినిమా కింగ్‌కాంగ్. ఆ సినిమాని చాలా సార్లు చూశాడట.
- ❁ ప్రపంచంలోకెల్లా అత్యధిక పోస్టాఫీసులు ఉన్న దేశం భారత్.
- ❁ యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను వరుసగా 1781,1846,1930ల్లో కనుగొన్నారు.
- ❁ గర్భధారణ రేటు ఏడాది మొత్తం మీద డిసెంబర్ నెలలో ఎక్కువ

### వధువు కావలెను

క్రైస్తవ విశ్వాసంలో బలపడుతున్న ఛామనచాయ పద్మశాలి అబ్బాయికి క్రైస్తవ లేక విశ్వాసమార్గానికి కొత్తగా వచ్చిన వారైనా పర్వాలేదు.
గాజువాక (విశాఖ)లో రెండంతస్తుల సొంతిల్లు.
ఆసక్తి గలవారు సంప్రదించగలరు: 9849724094, 9966816731

*ఈ లిస్టులో మీరుండకూడదని మా అభ్యర్థన !*

### కోర్టు గొడవల్లో......

క్రైస్తవ ప్రముఖులైన ఆచార్య ఆర్.ఆర్.కె. మూర్తి ప్రముఖ క్రైస్తవ టి.వి. ఛానల్‌లో ప్రసంగిస్తూ....క్రైస్తవులు లౌకిక విషయాల్లో కోర్టుల్లో కనబడ్తున్నారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమన్నారు. దానికి కొరింధి పత్రికలో లేఖనాన్ని వివరించారు. కోర్టుకెలితే వ్యాజ్యంలో గెలిచినా దేవుని లేఖనాన్ని ఓడించినట్లే గుర్తుంచుకోండన్నారు.

క్రీస్తు కొరకు నిందాస్పదులమై కోర్టులకు వెళ్లినా, శిక్షాపాత్రులమైనా సహేతుకమేనన్నది బైబిలును బట్టి నిర్వివాదాంశం.

### అద్దెకుంటున్న ఇల్లు సొంతం?

*అద్దె ఇండ్లలో ఉంటూ వాటి యజమానులు కోరినప్పుడు ఖాళీ చేయక కోర్టుల్లో వ్యాజ్యాలు నడుపుతూన్న వారు కలరని తెలుస్తోంది. ఇదెంత మాత్రము క్రైస్తవులకు తగదని, అట్టివారిని క్రైస్తవులనలేమని సేవాతత్పరులైన క్రైస్తవులెందరో తమ అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. మీరు ఆ కోవలో ఉన్నారేమో సరిచూసుకోండి. ఉంటే సరిచేసుకోండి. క్రీస్తు ప్రేమను లోకానికి చాటండి. ★ నీ పొరుగు వాని ఇల్లు ఆశింపకూడదు. -ఎడిటర్*

ఆశ్చర్యకర సంగతులు! నేడే మీ కాపీని రిజర్వ్ చేసుకోండి ఆధ్యాత్మిక మేలుకై!!

## క్రైస్తవనాడు ప్రత్యేక సంచిక

ఆగష్టులో.....

తండ్రియైన దేవుని ప్రేమతో, కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తు కృపలో, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో మరియు మీ అందరి సహకారంతో క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక 4 సంవత్సరంలోకి ప్రవేశిస్తుంది. అందుకు దేవునికి స్తోత్రం. 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో మీ రచనలు, పరిచర్యల వివరాలు, సాక్ష్యాలు, భవిష్యత్ కార్యక్రమాలు, ఇంకా అనేకరకాల ప్రకటనలు ప్రచురించుకొను అవకాశం మీకుంది. తద్వారా మనం ఒకరికొకరం క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ ప్రభువును మరింత మహిమ పర్చగలం. 4వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా రాబోయే ప్రత్యేక సంచికలో అనేక ఆశ్చర్యకర సంగతులను చూడగలరు. వాక్యాసక్తి గలవారిని బలపర్చే అంశాలుంటాయి. మీ పుస్తకభాండాగారంలో ఈ సంచిక ఓ ప్రత్యేకతను చాటుకొంటుందనుట నేను మీకిస్తున్న భరోసా! మీ వివరాలు ఇప్పుడే పంపండి. పత్రికలో తగు స్థలాన్ని కేటాయించుకోండి. లేదా మాకు ఫోన్ చేసి మీ వివరాలు చెప్పండి చాలు. ఇక మీదే ఆలస్యం. ఇప్పటివరకు సహకరించి, సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న అందరికి కృతజ్ఞతలు.

3-178, 5వ లైను, ఆదర్శనగర్, విశాఖ-40
ఫోన్ : 9346960601, 9490266640

*గమనిక:* ప్రత్యేక సంచికను చూసి పాలిభాగస్తులు కాని వారు మేమే పత్రికలో పాలివారమవలేకపోయామే అని కించిత్ బాధపడుట ఖాయం. అలా బాధపడే అవసరం మీకు రాకుండేట్లు మీ వివరాలు పంపి మీరూ పాలివారవాలని మా కోరిక. అది మాకెంతో సంతోషాన్నిస్తుంది.

'మాకొరకు ప్రార్థించుడి'
క్రీస్తునందు మీ సహోదరుడు వై.కనకరాజు

RNI APTEL/2006/17980

★ నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరగనియ్యకుము







NURSING ADMISSIONS 2009-10

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

St. Luke's School of Nursing-Estd. 1988
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A pass in (10+2/ P.D.C.,/ V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)

St. Luke's College of Nursing (female)
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Smt. Vijaya Luke College of Nursing male & female
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2 (with Physics, Chemistry and Biology as optional subjects)with 45% in(PCBE)
Age : 17-35 years

Years of Nursing Excellence 20 1988 2009
Lukes
GOD'S OWN PEOPLE

St. Luke's MPHW (F) Training Centre
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered: MPHW (F)
Duration :18 mONTHS
Eligibility :A pass in 10th Class
Age : 17-35 years (candidate should be medically fit)

St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-3062414, Fax: 0891-6616414,
Cell: 99483 41497, 99483 41496.
Web: stlukes.ac.in

The Correspondent
Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com

క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ మంగళవారం రాత్రి జరిగే ప్రార్థన తొలి ప్రారంభోత్సవం... విశేషాలు...

# సంపూర్ణ రాత్రి ప్రార్థన

మల్క్యాపురం : క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 14-7-2009న సంపూర్ణ రాత్రి ప్రార్థన ప్రారంభించబడింది. ఈ సంస్థకు డైరెక్టరుగానున్న పాస్టర్ ఎం. మోహనరావు తమ సంస్థ తరఫున అనేక విధాల పరిచర్యకు సహకరిస్తుంటారని కాపర్లు చెప్తుంటారు. ఈ ప్రార్థనలు ప్రతినెల రెండవ మంగళవారం రాత్రి నాడు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక సంఘాలు పాల్గొని తమ తమ ప్రార్థనలతో సహకరించాయి. ముఖ్య ప్రసంగీకులైన అపోస్థులుడు ఆర్.జాన్ ఎలాంగోవన్ నాటి రాత్రి రెండు ప్రసంగాలతో అందరిని బలపర్చారు. ఈ ప్రార్థనలు జరుగుతాయని చెప్పారు. మొదటిగా నేడు ప్రారంభించబడిన వాక్య పరిచర్యకు అపోస్తులుడు ఆర్.జాన్ ఎలాంగోవన్ విచ్చేసారు. ప్రార్థన కార్యక్రమం ఆద్యంతం రెవ. నక్కా కృపారావు నడిపించారు. పరిసర ప్రాంత కాపర్లందరూ విచ్చేసి తమతమ ప్రార్థనలతో బలపర్చారు. రెవ. డా. ఎం.పాల్ విశాఖలో లేనందున పాల్గొనలేక పోయారని తెలుస్తోంది. రాబోవు రోజుల్లో ఈ సంపూర్ణ రాత్రి ప్రార్థన బహుగా విస్తరించాలని పాల్గొన్న వారిలో అత్యధికులు భావించారు. ప్రపంచము, దేశము,రాష్ట్రము, నాయకులు, అధికారులను గూర్చిన అంశాలెన్నో నాటి ప్రార్థనలో విన్పించాయి. ఈ కార్యక్రమం కోసం స్థానికంగా ఉన్న కళ్యాణమండపాన్ని ప్రతి రెండవ మంగళవారం ఏడాది పొడుగునా బుక్ చేశామని నిర్వాహకులు చెప్పారు. కాబట్టి అందరూ పాల్గొని అనేక కోసం ప్రార్థించాలని నిర్వాహకులు అందరికి తెలియజేసారు.



ప్రసంగీకులు
అపోస్థులుడు ఆర్.జాన్ ఎలాంగోవన్



నిర్వాహణ
పాస్టర్ యం. మోహనరావు



నడిపింపు
రెవ. నక్కా కృపారావు





★ నీ ఆజ్ఞలను విడిచి తిరుగువారు శాపగ్రస్తులు

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20